# కాపరికిగల శ్రద్ధ

## చదువుటకు నియమించినవి #22

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).

N. తరువాత యూదయ పరిచర్య.

1. యేసు–డెబ్బదిమంది (లూకా 10:1–24).
2. యేసు–ధర్మశాస్త్రోపదేశకుడు (మంచి సమరయుని ఉపమానం (లూకా 10:25–37).
3. యేసు, మరియ, మార్త (లూకా 10:38–42).
4. యేసు, ఆయన శిష్యులు (ప్రార్థనను గూర్చిన ఉపదేశం) (లూకా 11:1–13).
5. యేసు, పరిసయ్యుడు (లూకా 11:37–54).
6. యేసు, జనసమూహము (లూకా 12:1, 13, 54; 13:1).

ఎ. వేషధారణపై బోధ (లూకా 12:1–12).

## పరిచయం

ప్రభువు తదుపరి యూదయ పరిచర్య ఆరంభమౌతుంది. ఇది రమారమి 21/2 మాసముల కాలం. అంటే, పర్ణశాలల పండుగ నుండి ఆలయ ప్రతిష్ఠ పండుగ వరకు.

ఈ కాలంలోని ముందు వెనుకల సంగతులను మనం చెప్పలేం.[1] ఉదాహరణకు, పర్ణశాలల పండుగ కొరకు యేసు యెరూషలేములోనికి ప్రవేశింపకముందు (యోహాను 7:14).[2] ఆయన తన డెబ్బది మంది శిష్యులను పంపినట్టు కొందరు నమ్ముతారు (లూకా 10:1). ఈ డెబ్బది మంది పనిని యోహాను 8:59కిని, యోహాను 9:1కిని మధ్య మరికొందరు పెడతారు.[3] మన ఉద్దేశాలకొరకు, మొదట మనం యోహాను 7:14–10:21లోని సందేశాన్ని చదివాం. ఇప్పుడు యూదయలో క్రీస్తు ప్రభువు యొక్క పనిని గూర్చి లూకాలో దాఖలు చేయబడినట్టు చదువుతాం.[4]

లూకా 10:1–12:12 అనే లేఖన భాగం ప్రభువైన యేసు రకరకాలైన శ్రోతలతో వ్యవహరిస్తున్నట్టు చూపిస్తుంది. గత పాఠంలో, ప్రభువు గొర్రెల "మంచి కాపరిగా" ఆయన తన్ను తాను గుర్తింపజేసికొన్నారు (యోహాను 10:11, 14). ఈ పాఠంలో, జనులందరి కొరకు మంచి కాపరియొక్క అక్కరను గూర్చి చూద్దాం.

## సామాన్య జనుల కొరకైన అక్కర (లూకా 10:1-24)

గొప్ప గలిలయ పరిచర్య తరువాత యూదయ పరిచర్య వంటిదైయుంది – ఆలాటి ఉపదేశంతో కూడి ప్రభువు నూతన జన సందేహాన్ని కలిసికొంటున్నారు గనుక ఆలాటి

ఉపదేశమే ఎదురుచూడబడుతుంది. గలిలయ పరిచర్య కాలంలో, ప్రభువు తన పండ్రెండు మంది అపొస్తలులను – పరిమితి ఆదేశం క్రింద పంపారు (మత్తయి 10:1–42). ప్రస్తుతపు లేఖన భాగంలో, ఆయన ఆలాటి యూదయ పరిచర్యనే నిర్వహిస్తున్నారు: "అటు తరువాత ప్రభువు డెబ్బదిమంది[5] యితరులను నియమించి, తాను వెళ్లబోవు ప్రతి ఊరికిని ప్రతి చోటికిని తనకంటె ముందు ఇద్దరిద్దరినిగా పంపెను" (లూకా 10:1).[6]

ఈ మనుష్యులెవరో మనకు తెలియదు, అయితే ప్రభువుకు తెలుసు (20 వ.).[7] ఈ పరిచర్య కొరకు ప్రభువు డెబ్బది మందిని చేర్చుకొనడం ముఖ్యమైన సంగతే.[8] గలిలయలో, ఆయన జనాభిమానం శిఖరాగ్రమునంటి తగ్గిపోయింది. ఆయన శిష్యులలో అనేకులు వెనుదీసి, ఆయనను యిక ఎన్నడును వెంబడింపలేదు (యోహాను 6:66). యూదయలో, ఆయన పరిచర్య యందలి శ్రద్ధ పునరుద్ధరించబడింది. మరోసారి, గొప్ప జనసమూహం ఆయన చుట్టూ మూగనారంభించిరి (లూకా 12:1 చూడు).[9] యెరూషలేములో విజయోత్స వంతో ప్రవేశించడంతో శిఖరాగ్రాన్ని అంటింది (మత్తయి 21:1–11).

### ఏర్పాట్లు (లూకా 10:1–16)

గలిలయ పరిచర్యకు ఏలాటి ఏర్పాట్లో యూదయలోని పరిచర్యకు కూడ అవే ఏర్పాట్లు: పనివారు ఇద్దరిద్దరుగా పంపబడ్డారు (లూకా 10:1; మార్కు 6:7). స్వస్థపరచుటకును, దయ్యములను వెళ్లగొట్టుటకును ప్రభువు వారికి అధికారమ నుగ్రహించారు (లూకా 10:9, 17, 19; మత్తయి 10:8 చూడు). "పరలోక రాజ్య సమీపంగా" ఉంది అనేది వారి ప్రాథమిక వర్తమానం (లూకా 10:9: మత్తయి 10:7). వ్యక్తిగతంగా నడుచుకొనవలసిన విధానం కూడా పండ్రెండు మంది అపొస్తలులకు యిచ్చిన ఆజ్ఞలవంటివే.[10] ఆ ఆజ్ఞలన్నిటిని యిలా సంక్షిప్తంగా చెప్పవచ్చు: "పని చాలా త్వరితమైనది! ఏదియు మిమ్మును నిరుత్సాహ పరచనీయకండి! దేవుని యందు విశ్వాసముంచండి!"

### తదుపరి (లూకా 10:17–24)

ఆ డెబ్బది మంది తిరిగి వచ్చినప్పుడు, వారు చాల ఉత్సాహముతో కూడి ఉన్నారు.[11] "ఆ డెబ్బది మంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి – ప్రభువా, దయ్యములు కూడ నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా" (17 వ.) "ఆయన – సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని" అని కామెంట్ చేశారు (18 వ.). ఆకాశమునుండి సాతాను పడడమనేది వాని ఆరంభాన్ని సూచించేది కాదు. ప్రభువును, ఆయన శిష్యులును చేస్తున్న పనివలన సాతాను శక్తి క్షీణించి పోతుందని ఆయన సూచించారు. J. W. McGarvey యిలా వ్రాశాడు:

> ["చూచితినని"] అనే పదం అప్పుడు రిపోర్టు చేస్తున్న అపవిత్రాత్మల మీద విజయాన్ని సూచిస్తుంది, ఆ డెబ్బది మంది విజయంలో ఉన్నతమైన ఎత్తులలో నుండి కాంతి వేగముతో సాతాను పడిపోతున్నట్టు యేసు చూచారు. అపవాదిని పడద్రోసే కార్యాక్రమం వృద్ధిలో ఉంది – యోహాను xvi 11; xii 31.[12]

పాములను, తేళ్లను త్రొక్కుటకు క్రీస్తు వారికి అధికారమనుగ్రహించారు (లూకా 10:19). అంటే, దయ్యపు శక్తులమీద వారికి అధికారముందని దాని అర్థం.[13] – "అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడని (ప్రభువు) వారితో చెప్పెను" (20 వ.). నమ్మకమైన దేవుని పిల్లల జాబితాయైన "జీవగ్రంథమును" గూర్చి పాత, క్రొత్త నిబంధనలు రెండూ మాట్లాడుతున్నాయి (కీర్తన. 69:28; ఫిలిప్పీ. 4:3; ప్రకటన 21:27).[14] "పరలోకమందు వ్రాయబడుటకంటె" ఎక్కువ ప్రాముఖ్యమైనదేదీ లేదు!

ప్రభువు ఆనందించడంతో ఆ సంఘటన ముగిస్తుంది. సత్యవంతులైన తన శిష్యులకు దేవుడు తన చిత్తాన్ని బయలుపరుస్తున్నందుకు క్రీస్తు ప్రభువు దేవుని స్తుతించారు (లూకా 10:21-24; మత్తయి 11:25-27; 13:17).[15]

## వ్యక్తుల పట్ల అక్కర (లూకా 10:25-37)

జనసమూహములపట్ల ప్రభువుకు ఉన్న అక్కర డెబ్బదిమంది పరిచర్యలో కానవస్తుంది. తరువాత సంఘటన వ్యక్తులపట్ల ఆయనకున్న అక్కరను కనుపరచుతుంది.

ఒక రోజున, ప్రభువు బోధించుచుండగా,[16] ప్రభువు యొక్కయు జనసమూహము యొక్కయు దృష్టిని ఆకర్షించడానికి ఒక న్యాయవాది లేచి నిలిచాడు (25ఎ వ.). న్యాయశాస్త్రంలో[17] ఇతడు నిష్ణాతుడు (25ఎ వ. NIV). "బోధకుడా,[18] నిత్య జీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయనను శోధించుచు అడిగెను" (25సి వ.). ఇంతకంటె ముఖ్యమైన ప్రశ్న ఏమి లేదు గాని, విషాదమేమిటంటే, ఆ మనుష్యునికి రక్షణ విషయంలో ఏ శ్రద్ధాలేదు, అతని అక్కరంతా క్రీస్తును శోధించడమే. క్రీస్తు ఎంత నిష్టగా ఉన్నారో పరీక్షించడమే అతని ఉద్దేశం.[19]

"ధర్మశాస్త్రమందేమి వ్రాయబడి యున్నది?" అనే ప్రశ్నను ప్రభువు అతని వైపు మళ్లించేటప్పటికి అతడు దిగ్భ్రమ చెందియుంటాడు.[20] "నీవేమి చదువుచున్నావు?" (26 వ.). అతడు జవాబు చెప్పక పోయినట్టయితే, అతని వైపు చూస్తున్న ప్రతివానియెదుట ఆ ధర్మశాస్త్రోపదేశకునికి సిగ్గు పోయుండేది. ఏదియెలాగున్నా, "అతడు – నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణశక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలెననియు, నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింప వలెననియు, వ్రాయబడియున్నదని చెప్పెను" (27 వ.). ధర్మశాస్త్రములో ప్రధానమైన ఆజ్ఞ ఏదని ప్రభువును అడిగినప్పుడు ఆయన జవాబు కూడా అదియే (మత్తయి 22:36; 35-40 వచనాలను కూడా చూడు).[21] అటు ధర్మశాస్త్రోపదేశకుడును, యిటు ప్రభువైన క్రీస్తును ద్వితీయో. 6:5; లేవీ. 19:18లను కోట్ చేశారు.

"అందుకాయన–నీవు సరిగా ఉత్తరమిచ్చితివి; ఆలాగు చేయుము అప్పుడు జీవించెదవని అతనితో చెప్పెను" (28 వ.). ధర్మశాస్త్రోపదేశకులు సిద్ధాంతంలో దీర్ఘంగాను ఆచరణలో తక్కువగాను ఉంటారు. సంగతి తెలియడం ఒకవంతు; దాన్ని చేయడం మరో వంతు.

సంభాషణ ఆ నిపుణుడు అనుకున్నట్టు తిరగడం లేదు. ప్రభువు కొరకు అతడు పన్నిన వలలో తానే యిరుక్కొని పోయి కొట్టుమిట్టాడుతున్నాడు! తన్ను కాపాడుకొనడానికి గాను[22] "నా పొరుగువాడెవడు?" అని అతడు క్రీస్తునడిగాడు (29 వ.). "మంచి సమరయ్యుడు" అనే బహుగా ప్రేమించబడే, బహుగా ఎరుగబడిన ఉపమానం చెప్పడానికి అతని ప్రశ్న దోహదమయ్యింది (30-37 వచనాలు).[23] "ఈ రమ్యమైన కథ యథార్థవంతుడుకాని ఒకనిచే పిలుపు నివ్వబడింది … పలికిన ఇతర మాటలన్నింటి కంటె లోక ప్రసిద్ధంగా ఆస్పత్రులు మొదలైన ఇతర ఛారిటీ సంస్థల నిర్మాణానికి హేతువ య్యింది" H. L. Hester అన్నాడు.[24]

ఒక యాజకుడు, ఒక లేవీయుడు అలక్ష్యం చేసి వెళ్లిపోయిన మీదట గాయపడి కొర ప్రాణముతో ఉన్నవానికి సమరయ్యుడు[25] సహాయము చేసిన సంగతిని వివరించి "దొంగల చేతిలో చిక్కిన వానికి ఈ ముగ్గురులో ఎవడు పొరుగువాడాయెనని నీకు తోచుచున్నది అని యేసు" అతని నడిగారు (36 వ.). "సమరయ్యుడు" అని చెప్పడానికి యూదుల ధర్మశాస్త్రోపదేశకుడు అనలేక "అతని మీద జాలిపడినవాడే అనెను" (37 వ.). "నా పొరుగువాడెవడు?" అనేదానికి - అవసరతలో ఉన్న వాడెవడైనా - తృణీకరించబడిన శత్రువైనా సరే.

ప్రభువు అతని కండ్ల గుండా చూచి, "నీవును ఆలాగు చేయుము" అని చెప్పారు (37బి వ.). ఆ ధర్మశాస్త్రోపదేశకుడు ముఖము ఎర్రబారినవాడై ఆయన సముఖమునుండి వెళ్లిపోయి ఉండవచ్చు.

## తన స్నేహితులకొరకైన అక్కర (లూకా 10:38-42)

యేసును, ఆయన శిష్యులును యూదయలో సంచరించుచుండగా, వారు బేతనియ అనే గ్రామానికి వచ్చి చేరుకున్నారు.[26] అది యెరూషలేమునకు ఆగ్నేయ దిశగా రెండు మైళ్లదూరంలో ఒలీవ కొండ తూర్పు దిశ దిగుడు భాగంలో ఉంది. క్రీస్తు ప్రభువు స్నేహితులలో ముగ్గురు అక్కడ నివసిస్తున్నారు: వారు లాజరు, అతని అక్క చెల్లెండ్రయిన మార్త, మరియలనబడేవారు (38, 39 వచనాలు; యోహాను 11:1, 2 చూడు).[27]

మార్త ప్రభువును తన యింటిలోనికి ఆహ్వానించిన తరువాత (38 వ.), ఆమె ఆయనకు విందు సిద్ధంచేయసాగింది (40 వ.).[28] ఆమె బిజీగా ఉండగా, మరియ మాత్రం ప్రభువు "పాదములయొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండెను" (39 వ.). తన సహోదరి పనులలో తనకు సహాయము చేయరాలేదని మార్త ఫిర్యాదు చేయగా, క్రీస్తు యిలా బదులిచ్చారు: "-మార్తా, మార్తా, నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందర పడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే,[29] మరియ ఉత్తమమైనదాని ఏర్పరచుకొనెను, అది ఆమె యొద్దనుండి తీసివేయబడదు …" (41, 42 వచనాలు).

ఆతిథ్యం, భోజనం సిద్ధపరచడం, కష్టపు పనిని ప్రభువు తక్కువగా అంచనా వేస్తున్నారా? లేదు. ఇవన్నీ తగిన సమయంలో, స్థలంలో మంచివే. అయితే, ప్రాధాన్యతలను ప్రభువు ఈ సందర్భంలో నొక్కి చెప్పుతున్నారు. ఏది మంచిది, ఏది అతిశ్రేష్ఠమైనది

అనేవాటి మధ్య ఏరి తీసికొనడం జీవితపు సవాలులలో ఒకటైయుంది. తాత్కాలికమైన వాటి విషయంలో మనం ఉద్రేకం కలిగియున్నప్పుడు, "అవసరమైనది ఒక్కటే" అనే సంగతి మనం జ్ఞాపకం ఉంచుకోవాలి.

## ఆయన శిష్యుల విషయమైన అక్కర (లూకా 11:1-13)

క్రీస్తు యితరులకు సహాయము చేయ ప్రయత్నించినా, తన శిష్యులకు బోధించుటను మాత్రం ఆయన అశ్రద్ధచేయలేదు.

ఒక రోజున, ఆయన ప్రార్థనా కార్యక్రమాన్ని ముగించినప్పుడు, ఆయన శిష్యులలో ఒకడు, "ప్రభువా, యోహాను తన శిష్యులకు నేర్పినట్టుగా మాకును ప్రార్థన చేయ నేర్పుమని ఆయననడిగెను"[30] (1 వ.). కొండమీద ప్రసంగంలో ప్రభువు నేర్పించిన మాదిరి ప్రార్థనను ఆయన తిరిగి చెప్పినట్టున్నారు (2-4 వచనాలను, మత్తయి 6:9-13లతో పోల్చుము).[31] ప్రార్థనయొక్క విలువను, అందులో నిలకడగా ఉండుటను గూర్చి ఆయన వారికి బోధించారు[32] ఆయన చెప్పిన దానిలో ఎక్కువ భాగం ముందు చెప్పినదే.[33] కొన్నిటిని క్రొత్తగా చేర్చి,[34] పట్టువీడని స్నేహితుని ఉపమానం కూడ చేర్చబడింది.[35] ప్రభువు ఈ లోకాన్ని విడిచి వెళ్ళే సమయానికి ఈ విధంగా తన అపొస్తలులను సిద్ధం చేస్తున్నారు.

## తన శత్రువులపట్ల అక్కర (లూకా 11:37-12:12)

### ఆహ్వానం (11:37, 38)

తరువాత సంఘటన[36] ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు. పరిసయ్యులు ఆయనను లయపరచడానికి పూనుకొనియుండగా (మత్తయి 12:14; మార్కు 3:6), "ఒక పరిసయ్యుడు తనతో కూడ భోజనము చేయుమని ఆయనను" పిలిచాడు (లూకా 11:37). ఈ ఆహ్వానము స్నేహ సూచనయై యుండవచ్చు. యూదుల నాయకులలో కొందరు ఆయన యందు విశ్వాసముంచారు (యోహాను 12:42). ఆ మనుష్యుడు యింకను యేసును గూర్చి ఏ నిర్ణయము చేసికొనియుండక పోవచ్చు గనుక ఆయనను ఎరుగగోరి ఈ పనికి పూనుకొనియుండవచ్చు. ఏదియెలాగున్నా, ఆ ఆహ్వానంలో ఏదైన ఒక దురుద్దేశం కూడ ఉండవచ్చు:[37] "ఆయన నోటనుండి వచ్చు ఏ మాటనైనను తప్పు పట్టుటకు పొంచి" యుండవచ్చు (లూకా 11:54).

పరిసయ్యుని యింటికి ఆహ్వానింపబడడం యిది రెండవసారి. ముందుగా, గలిలయలో, ప్రభువు పరిసయ్యుని యింట భోజనం చేశారు (లూకా 7:36-50). లూకా 14:1-24 ఈలాటి మరియొక ఆహ్వానాన్ని చదువుతాం. ప్రతి భోజన సమయంలోను ప్రభువుకును ఆయనను ఆహ్వానించినవానికిని మధ్య సంఘర్షణ ఏర్పడింది. "ప్రభువైన యేసు ఈలాటి ఆహ్వానాలను ఎందుకు అంగీకరించాలి?" అనే ప్రశ్న ఉత్పన్నం

కావచ్చు. ఉచిత భోజనం కొరకు ఆయన తపించలేదు. పరిసయ్యులను తీవ్రంగా ఖండించే అవకాశాలకొరకు ప్రభువు ఎదురుచూస్తున్నారన్న సంగతిని మనం నిరాకరించాలి. తన స్నేహితుల విషయం ఆయన ఎంత అక్కరగలిగియున్నారో తన శత్రువుల మీద కూడ ఆయన అంతే అక్కర కలిగియున్నారు (మత్తయి 5:44 చూడు). తన శత్రువులు మార్పుపొందే దానికంటే ఆయనకు ఎక్కువ సంతోషాన్ని కలిగించేది మరి ఏదీ ఉండదు. పరిసయ్యులను గూర్చిన ఆయన తీవ్రమైన మాటలు తన అపొస్తలులు వారితో పోటీ పడకుండా ఉండడానికి పాక్షికంగా పలుకబడ్డాయి. అంతేకాకుండ, ఆయన శత్రువులలో కనీసం కొందరైనా మారుమనస్సుకు కదిలింపబడతారనే ఉద్దేశంతో కూడ పలికినట్టు మనం ఆలోచించాలి.

ప్రభువైన యేసు ఈ పరిసయ్యుని యింటికి వచ్చినప్పుడు, పరంపరగా ఆచరించ వలసిన విధులను పాటించ కుండానే వెళ్లకుండగనే ఆయన బల్లయొద్ద ఆనుకున్నారు. "ఆయన భోజనమునకు ముందుగా స్నానము చేయలేదని ఆ పరిసయ్యుడు చూచి ఆశ్చర్యపడెను" (38 వ.).[38] ప్రభువును ఆయన శిష్యులను ఆలాటి పారంపర్యాచారాలను పట్టించుకోరని భోజనానికి ఆహ్వానించినవాడు వినియుండవచ్చు (మత్తయి 15:1, 2). అయితే తాను ప్రత్యక్షంగా దాన్ని చూచినందుకు అతడు దిగ్భ్రమ చెందాడు.

**నేరారోపణలు (11:39–54)**

పరిసయ్యులకు సంబంధించినంత మట్టుకు, ఆచార రూపంలో యేసు అపవిత్రుడనే వారి భావన. అయితే మనం పట్టింపు కలిగియుండవలసిన పవిత్రత బాహ్యమైనదానికంటే అంతరంగానికి సంబంధించినదై యుండాలని ప్రభువు నొక్కి పలికారు (లూకా 11:39, 40; మత్తయి 23:25, 26లను చూడు). తన్ను భోజనానికి పిలిచినవానితో ఆయన యిలా అన్నారు: "మీకు కలిగినవి ధర్మము చేయుడి, అప్పుడు మీకన్నియు శుద్ధిగా ఉండును" (41 వ.). అంటే, "యితరుల క్షేమముకొరకు మీ అంతరంగ స్వభావాన్ని సమర్పించుకున్నట్టయితే, అది వెలుపలను లోపటను మిమ్మును 'శుద్ధులుగా' ఉంచుతుంది."

ఈ ప్రతిపాదన వెంట "అయ్యో" వరస బయలుదేరింది (42–44 వచనాలు). ఇవి తరువాత శాస్త్రులను పరిసయ్యులను నిందించుటకు లేక తప్పుమోపుటకు దారితీశాయి (మత్తయి 23).[39] ఆ విందులో మరొక అతిథి ఒక ధర్మశాస్త్రోపదేశకుడు – "బోధకుడా, యిలాగు చెప్పి మమ్మును కూడ నిందించుచున్నావని ఆయనతో" అన్నాడు (లూకా 11:45).

"అయ్యో" అనే వాటిని కొనసాగించుతూ, ధర్మశాస్త్రోపదేశకులకు దానిని వర్తింప జేశారు (46–52 వచనాలు): "అయ్యో, ధర్మశాస్త్రోపదేశకులారా, మీరు జ్ఞానమను తాళపుచెవిని ఎత్తికొనిపోతిరి; మీరును లోపల ప్రవేశింపరు, ప్రవేశించువారిని అడ్డగింతు రని చెప్పెను" (52 వ.). జ్ఞానమునకు తాళపుచెవి పాత నిబంధన. ఆ నిబంధనను తగినట్టు వ్యాఖ్యానించితే – మెస్సీయ, ఆయన రాజ్యమును గూర్చిన సరియైన గ్రహింపు

కలుగుతుంది. అయినా, ధర్మశాస్త్రంలో నిపుణులనబడేవారు–మెస్సీయ భౌతిక రాజ్యాన్ని స్థాపించుతాడనే ఊహతో ఆ తాళపు చెవిని అలక్ష్యం చేశారు. ఇతరులపై తప్పుడు ఊహలను రుద్ది, రాజు అవతరించినప్పుడు ఆయనను గుర్తింపకుండ తమ విద్యార్థులను ఆటంకపరచారు.[40]

ప్రభువు నేరారోపణలు తన శత్రువులలోని ద్వేషాన్ని మరింత ఎక్కువ చేశాయి. "ఆయన అక్కడనుండి వెళ్లినప్పుడు శాస్త్రులును పరిసయ్యులును ఆయన మీద (నింద) పూర్తిగా పగబట్టి ఆయన మీద నేరము మోపవలెననియుండి, ఆయన నోటనుండి వచ్చు ఏ మాటనైనను పట్టుకొనుటకు పొంచి, వెదకుచు చాల సంగతులను గూర్చి ఆయనను మాటలాడింపసాగిరి" (53, 54 వ.).

**తప్పులు మోపడం (12:1–12)**

లూకా 12వ అధ్యాయం యిలా ప్రారంభమౌతుంది: "అంతలో ఒకనినొకడు త్రొక్కుకొనునట్లు వేలకొలది జనులు కూడినప్పుడు ..."[41] ఈ పరిస్థితులలో ప్రభువునకు పరిసయ్యులకును మధ్య సంఘర్షణ జరుగుతుంది. ఈ సంఘర్షణ జనుల కుతూహలాన్ని పెంచి అనేకులను గుమి కూడ్చింది. ఈ పరిస్థితులలో, ఒకనినొకడు త్రొక్కునట్లు వేలకొలది జనులు కూడినప్పుడు ఆయన ... యిలా చెప్పసాగారు. జనసమూహంలో కొందరు ఆయనకు అనుకూలంగాను, మరి కొందరు ఆయనకు వ్యతిరేకముగాను ఉన్నారు (12:56 చూడు).

ఆ మూక వినుచుండగా, క్రీస్తు పలురకాలైన సందేశాలను వినిపించారు. పరిసయ్యుల విషయంలో హెచ్చరికతో ఆరంభించారు: తన శిష్యులతో మొదట ఇట్లని చెప్పసాగెను – "పరిసయ్యుల వేషధారణ అను పులిసిన పిండినిగూర్చి జాగ్రత్త పడుడి" (1 వ.). తమ అక్రమమును దాచిపెట్టుకొనడంలో నిపుణులు (11:39), అయితే చివరికి వారి దుష్టత్వం బయటపడుతుంది (12:2). వీరికి భయపడవద్దని ప్రభువు ప్రజలను హెచ్చరించారు (4 వ.). వారి విశ్వాసాన్ని ప్రకటించడానికి ధైర్యవంతులైయుండుడని ఆయన తెలిపారు (3, 8 వచనాలు). దేవుని యందు నమ్మికయుంచి ఆయనకే భయపడాలని వారికి హితవు పలికారు (5–12 వచనాలు).[42]

## ముగింపు

జనసమూహం యొక్క ప్రశ్నలకు జవాబులిస్తూ ప్రభువు చేసిన బోధను తరువాత పాఠంలో కొనసాగిస్తాం (లూకా 12:13–13:9). ఈ పాఠంలో ప్రభువు కనుపరచిన అక్కర తెలిసిందని నిరీక్షిస్తున్నాను. ఇతరులపట్ల మనం ఎక్కువ దయచూపునట్లు తలంపు కలిగినదని కూడ నిరీక్షిస్తున్నాను. "కనికరమునే కోరుచున్నాను గాని బలిని నేను కోరను" అను వాక్యభావము మీకు తెలిసియుండాలి (మత్తయి 12:7ఎ). "కాగా, దేవుని చేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్టు, మీరు జాలిగల

మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి" (కొలస్సీ. 3:12).

## నోట్సు

మన లేఖన భాగంలో అనేక భాగాలు ప్రసంగాలకు ఆధారంగా ఉపయోగించుకోవచ్చు. వీటిలో ఎక్కువ విదితమైనది మంచి సమరయుని ఉపమానం (లూకా 10:25-37). "యజమానుని కలుసుకో"లో మరియ మార్తల మీద నా ప్రసంగం ఉంది. లూకా 11:1-13 మీద ఈ పాఠం తరువాత ప్రసంగం వస్తుంది.

---

సూచనలు

[1]ఈ కాలాన్ని గూర్చి పొందికను కూర్చినవారు విభిన్నంగా కూర్చారు. [2]పండుగ సమయంలో భక్తిగల యూదులు యెరూషలేములో ఉంటారు గనుక అది యిప్పుడు కాకపోవచ్చు. [3]లూకా 10:13, 15లో గలిలయ పట్టణాలు ప్రస్తావించబడినందున, డెబ్బది మందిని పంపింది గొప్ప గలిలయ పరిచర్య కాలంలోనేనని కొందరు తలంచారు. [4]సువార్త రచనలలో కాలక్రమం ప్రాముఖ్యం కాదు. [5]కొన్ని ప్రాచీన ప్రతులలో డెబ్బది యిద్దరు అని ఉంటుందిగాని సంఖ్య ప్రాముఖ్యం కాదు. [6]ఈ రెండు పనులలో అనేక పోలికలున్నాయి. అయితే పన్నిద్దరిది గలిలయ పరిచర్య. డెబ్బది మందికి యూదయలో పరిచర్య. [7]యూదాకు బదులు ఏర్పరచుకొనడానికి నిలబెట్టబడిన యిద్దరు ఈ డెబ్బది మందిలో వారని దైవప్రేరేపితంకాని పారంపర్యం అంటుంది. [8]యూదయకు వెళ్లే మార్గంలో ప్రభువు తన శిష్యులను చేర్చుకొంటున్నారు (లూకా 9:57-62). [9]యూదా మత నాయకులతో చివరి సంఘర్షణకును, కడకు తన మరణమునకును తీర్మానంగలవారై ప్రభువు యెరూషలేమువైపుకు సాగి పోతున్నారు, గనుక ఒంటరిగా ఉండాలని పట్టించుకోనట్టున్నారు. [10]ఈ లేఖన భాగాలను పోల్చిచూడు.

లూకా 10:2 / మత్తయి 9:37, 38
లూకా 10:3 / మత్తయి 10:16
లూకా 10:4 / మత్తయి 10:11-13
లూకా 10:5-8 / మత్తయి 10:11-13
లూకా 10:9 / మత్తయి 10:7, 8
లూకా 10:10, 11 / మత్తయి 10:14
లూకా 10:12 / మత్తయి 10:15
లూకా 10:13-15 / మత్తయి 11:20-24
లూకా 10:16 / మత్తయి 10:40

మత్తయిలోని లేఖన భాగాలకు "క్రీస్తు జీవితం, 3లో" ఆరంభించి - "విజయం యొక్క అపాయం," మరియు "రాజు ఆయన రాయబారులు" అనే పాఠములను చూడు.

[11]ఇలాంటి అర్థానిచ్చే కథను ఉపయోగించు. [12]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati Standard Publishing Co., 1914), 473. [13]విష జంతువుల నుండి ప్రభువు తన శిష్యులను ఆయా సమయాల్లో కాపాడినట్టుంది (మార్కు 16:18; అపొ. 28:3-6). ఇది అపొస్తలులకు ప్రత్యేకించిన వాగ్దానం. [14]జీవగ్రంథమును గూర్చిన చర్చకొరకు "ప్రకటన, 3" ట్రూత్ ఫర్ టుడే (ఏప్రిల్ 1999):8 చూడు. [15]లూకా 10:21; మత్తయి 11:25లో "పసి బాలురకు" అనేది పిల్లలవంటి లక్షణాలుగల శిష్యులను సూచిస్తుంది. ("క్రీస్తు జీవితం, 4"లోని చర్చను చూడు.) [16]యెరూషలేమునుండి ఎరికోకు పోవు మార్గాన్ని ప్రభువు 30వ వచనంలో సూచిస్తున్నందున ఆయన ఆ ప్రాంతంలో ఉన్నప్పుడు ఈ సమాచారం తెలుపుతున్నారేమో. ఈ దారి బేతనియగుండా పోతుంది. [17]"క్రీస్తు జీవితం,1లో" శాస్త్రులు, ధర్మశాస్త్రోపదేశకుల మీద చర్చను చూడు. [18]"బోధకుడా" అని ధర్మశాస్త్రోపదేశకుడు ప్రభువును సంబోధించడంలో నటనా గౌరవాన్ని కనుపరచుతున్నట్టున్నాడు. [19]The Living Bibleలో ఉంది. [20]ప్రభువు మరణం వరకు ధర్మశాస్త్రం అమలులో ఉంది (కొలస్సీ. 2:14, 16, 17). సిలువ మరణం తరువాత "నిత్యజీవమును స్వతంత్రించుకొనడానికి నేనేమి చేయాలి?" అనే ప్రశ్నకు జవాబు వేరుగా ఉంటుంది.

[21]"క్రీస్తు జీవితం, 5"లో "గొప్ప ఆజ్ఞపై" వ్యాఖ్యానాన్ని "విజేత మరియు యింకను యోధుడు"లోను, "సమస్తముతో దేవుని ప్రేమించుట" అను పాఠాలు చూడు. [22]"తాను నీతిమంతుడనైనట్టు కనుపరచుకొనగోరి" అని ధర్మశాస్త్రోపదేశకుడు మాట్లాడినట్టుంది. [23]ఈ కాలంలో ఆయన పలికిన ఉపమానాల్లో యిది మొదటిది. ఈ ఉపమానాలు కేవలం లూకాలో

మాత్రమే కన్పిస్తాయి. [24]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo., Quality Press, 1963), 167. [25]యూదులు సమరయ్యులను ఎంతగా ద్వేషించారో గుర్తుంచుకో (యోహాను 4:9). కొద్దికాలం క్రిందనే యేసు సమరయ్యులచే నిరాకరింపబడ్డారు (లూకా 9:52, 53). [26]లూకా 10:38-42 పట్టణంపేరు చెప్పదు, కాని యోహాను 11:1 మరియు మార్తలు బేతనియలో నివసిస్తారని చెప్తుతుంది. [27]"మార్త ఆయనను తన యింటిలోనికి ఆహ్వానించినట్టు" వాక్య భాగం చెప్తుతుంది. వారి ముగ్గురులో ఆమె పెద్దదైయుండవచ్చు. [28]వివరంగా చదవాలంటే – "యజమానుని కలుసుకో"లో చూడు. [29]"అవసరమైనది ఒక్కటే" అంటే వంటకమే చాలునని–యింకా ఎందుకు అనేకమైన పనులతో తొందర పడుతున్నావు అన్నట్టు కొందరు తలంచారు. మంచివి అనేక సంగతులుండగా, అవసరమైనది ఒక్కటే: ఆత్మను గూర్చిన జాగ్రత్త అని ప్రభువు మాటల భావము కావచ్చు. [30]యోహాను శిష్యులు ప్రార్థించారు అని లూకా 5:33 అంటుంది గాని, యోహాను ఏమి నేర్పాడో, వారు ఏమి ప్రార్థించారో తెలియదు. యూదులలోని ఉపదేశకులు తమ శిష్యులకు ప్రార్థించ నేర్పడం సాధారణమైన విషయం.

[31]రెండు సందర్భాలలో ప్రభువు ఉపయోగించిన మాటల వ్యత్యాసాన్ని బట్టి, అవి వల్లించడానికి ఉద్దేశించలేదని సూచించబడింది. [32]దీనితో ఆరంభమై "ప్రభువా, ప్రార్థించ మాకు నేర్పుము" అనే దానిలో వివరణ చూడు: [33]లూకా 11:9-13ను మత్తయి 7:7-11తో పోల్చి చూడు. [34]లూకా 11:12 లూకాకు ప్రత్యేకమైనది. దేవుడు శ్రేష్ఠమైన ఈవులను యిస్తాడని మత్తయి 7:11 అన్నదానికి, లూకాలో, "పరిశుద్ధాత్మనిస్తాడు" అని ఉంటుంది (లూకా 11:13). [35]దీనికి మరొక బిరుదును కూడ ఇచ్చారు. "విందు పెట్టువానిని గూర్చిన ఉపమానం" ఇందులో చేర్చబడును. [36]లూకా 11:13కు మధ్య లూకా రెండు కథలను చేర్చాడు. [37]ఆ మనిషి రియాక్షన్ (లూకా 11:38) ప్రభువు యొక్క బదులు (39-52 వచనాలు). దానికి కలిగిన ప్రతిస్పందన (53, 54 వచనాలు). [38]"క్రీస్తు జీవితం, 3ను" చూడు. తెలుగులో "స్నానం" చేయలేదనే ఉంది. [39]ఈ క్రిందివాటిని పోల్చిచూడు:

లూకా 11:39-41 / మత్తయి 23:25, 26
లూకా 11:42 / మత్తయి 23:23
లూకా 11:43 / మత్తయి 23:6, 7
లూకా 11:44 / మత్తయి 23:27, 28
లూకా 11:46 / మత్తయి 23:4
లూకా 11:49-51 / మత్తయి 23:34-36
లూకా 11:52 / మత్తయి 23:13

[40]లూకా 11:52ను మరోవిధంగా చూడడం–పేతురు చేసిన దానికి ధర్మశాస్త్రోపదేశకులు వ్యతిరేకమైన దాన్ని చేశారు. పేతురు రాజ్యపు తాళపు చెవిని ఉపయోగించాడు (మత్తయి 16:19), పెంతెకొస్తు దినాన రాజ్యపు ద్వారాలను తెరిచాడు (అపో. 2:14-41). వారు "జ్ఞానమను తాళపుచెవిని" దాచి పెట్టారు.

[41]"అంతలో" అని కొన్ని అనువాదాల్లో ఉంది, ఆది భాషలో అక్షరార్థం "వేటి యందు" "ఈ పరిస్థితుల్లో" అనే ఉద్దేశాన్ని తెలుపుతుంది. [42]ఈ క్రింది వాటిని పోల్చి చూడు. లూకా 12:1-12లోని సందేశం వేరొకచోట చెప్పబడింది:

లూకా 12:1 / మత్తయి 16:6; మార్కు 8:15
లూకా 12:2-9 / మత్తయి 10:26-33
లూకా 12:8, 9 / మార్కు 8:38
లూకా 12:10 / మత్తయి 12:31, 32; మార్కు 3:28-30
లూకా 12:11, 12 / మత్తయి 10:19, 20